సూర్యాపేట కనకదుర్గాదేవి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, సునీత దంపతులు, చిత్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, బీఆర్ఎస్ నాయకులు

మేళ్లచెర్వులో డ్రై ఫ్రూట్స్‌తో వనదుర్గ అమ్మవారి అలంకరణ

నేరేడుచర్ల : మహిషాసుర మర్ధిని అలంకారంలో దుర్గామాత

కోదాడ రూరల్ : కాపుగల్లులో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

కనకదుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 11 : కనకదుర్గమ్మ ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం 39వ వార్డులో ఏర్పాటు చేసిన దేవీ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, దంతాల సందీప్‌నాయుడు, రఫి, అంతటి వెంకటేశ్, కమిటీ అధ్యక్షుడు రాచకొండ జగదీశ్, సాయి, జానకిరాము, నరేశ్, రాకేశ్ పాల్గొన్నారు.

కనకదుర్గాదేవి ఆలయంలో..

జిల్లా కేంద్రంలోని విఘ్నేశ్వర కాశీ విశ్వేశ్వర సహిత కనకదుర్గాదేవి ఆలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, సునీత దంపతులు ఆలయాన్ని సందర్శించి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, ఉప్పల ఆనంద్, కెక్కిరేణి నాగయ్య, కమిటీ సభ్యులు ఉన్నారు.

మహిషాసుర మర్ధినిగా అమ్మవారు

నేరేడుచర్ల/మఠంపల్లి/గరిడేపల్లి/హుజూర్‌నగర్/నడిగూడెం/మేళ్లచెర్వు/చిలుకూరు/కోదాడ రూరల్, అక్టోబర్ 11 : దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్ధిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా లోక రక్షక చండీ సప్తశతి హోమాన్ని ఆలయ పూజారి మొలుగు శ్రీనివాస చార్యుల ఆధ్వర్యంలో 700 మంత్రాలతో కూడిన పారాయణం చేసి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ హోమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మఠంపల్లి మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయంలో మహిషాసురమర్ధిని అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. గరిడేపల్లి మండల కేంద్రంలో అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేసి కుంకుమ పూజ చేశారు. పలు చోట్ల అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హుజూర్‌నగర్ పట్టణంలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా చివరి రోజు లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు సుబ్రహ్మణ్యశర్మ, రామకృష్ణ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో ప్రత్యేక పూజలు చేశారు. మేళ్లచెర్వు మండలంలో దేవీ నవరాత్రోత్సవాలు పూర్ణాహుతితో ముగిశాయి. స్థానిక వనదుర్గాలయంలో అమ్మవారిని డ్రై ఫ్రూట్స్‌తో అలంకరించారు. చిలుకూరు మండలం నారాయణపురంలో కనకదుర్గమ్మ అమ్మవారి వద్ద కుంకుమ పూజ చేశారు. కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు రామాలయంలో కుంకుమపూజ నిర్వహించారు. అదే విధంగా మండలంలోని రామలక్ష్మీపురం గ్రామంలో నవదుర్గ కమిటీ అధ్వర్యంలో అన్నదానం చేశారు.

మునగాలలో ప్రభ బండ్ల ఊరేగింపు

ప్రభల ఊరేగింపు

మునగాల : మండల కేంద్రంలో కనకదుర్గమ్మ జాతర కనుల పండువగా సాగింది. ఈ సందర్భంగా ప్రభల ఊరేగింపు ఆకట్టుకుంది.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్


ఆలయంలో పూజలు చేస్తున్న రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి, అక్టోబర్ 11 : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని కల్వపల్లి రాముదాదా ఆలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. గిరిజనుల ఆరాధ్య దైవం రాముదాదా అని, ఆయన అనుగ్రహం అందరిపై ఉండాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు రమావత్ తులసీరాం నాయక్, ఎస్‌కే బషీర్, బొడ్డుపల్లి కష్ణ, వడ్త్యా బాలూనాయక్, శివ పాల్గొన్నారు.

బీసీ విదేశీ విద్యా నిధి పథకానికి నిధులు విడుదల చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న లింగంగౌడ్

మిర్యాలగూడ, అక్టోబర్ 11 : మహాత్మా జ్యోతి బాపూలే బీసీ విదేశీ విద్యానిధి పథకానికి దసరా కానుకగా సీఎం రేవంత్‌రెడ్డి నిధులను విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. మిర్యాలగూడలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ విదేశాల్లో చదువుకోవాలనుకునే మెరిట్ బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరికి రూ.20లక్షలు ఇస్తుందని, ఆ నిధులు వస్తాయనే ఆశతో విద్యార్థులు విదేశాలకు చదువుకునేందుకు వెళ్లారని, గత రెండు సీజన్ల నుంచి విద్యార్థుల దరఖాస్తులను స్వీకరిస్తున్నారే కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. ఈ సంవత్సరం జనవరి, ఆగస్టు మధ్యలో 5వేల మంది అభ్యర్థులు నుంచి దరఖాస్తులను స్వీకరించారని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ అనాధగా మారిందని తెలిపారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, రాంబాబు యాదవ్, నక్క సుధాకర్, దొనేటి శేఖర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

హాలియా : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన హాలియా పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చెరుపల్లి యాదగిరిని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

నిడమనూరు : మండలంలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు పోతెపాక సైదులు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పరామర్శించారు. సైదులు మాతృమూర్తి పోతెపాక మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని ఆమె మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటి సత్యపాల్, కురాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీశ్‌రెడ్డి, నాయకులు రవినాయక్, మెరుగు రామలింగయ్య, గుండెబోయిన రాంబాబు, అంబటి యాదగిరి, రాపర్తి సత్యనారాయణ, సురభి రాంబాబు తదితరులున్నారు.

భక్తులకు మహా అన్నదానం

త్రిపురారం, అక్టోబర్ 11 : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద శుక్రవారం సోమనబోయిన సందీప్‌హారిక దంపతులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డితోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేకాడుతున్న నలుగురు అరెస్ట్

త్రిపురారం, అక్టోబర్ 11 : మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నామని, మరో ఆరుగురు పారిపోయారని ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని బాబుసాయిపేటకు వెళ్లే దారిలో ఉన్న శ్రీనివాస మోడ్రన్ రైస్ మిల్లు ఆవరణలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారంతో శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, సిబ్బందితో అక్కడికి వెళ్లారు. పోలీసులను చూసిన ఆరుగురు పరారీ కాగా నామ వీరయ్య, శివనేని నాగయ్య, మాతంగి నరేశ్, పడిశల శ్రీనును అదుపులోకి తీసుకున్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ రజితాశ్రీనివాస్‌కు శుభాకాంక్షలు

నకిరేకల్, అక్టోబర్ 11 : నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌కు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : లక్ష్మీ నారాయణరెడ్డి

కోదాడ రూరల్ : విజేతలకు బహుమతులు అందిస్తున్న లక్ష్మీనారాయణరెడ్డి

కోదాడ రూరల్, అక్టోబర్ 11 : యువత క్రీడల్లో రాణించి పట్టణానికి పేరు తీసుకు రావాలని ఎడమ కాల్వ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలో దసరా పండుగ సందర్భంగా వాలీబాల్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు శుక్రవారం ఆయన బహుమతి ప్రదానం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కందుల కోటేశ్వర్ రావు, ఎస్‌కే ఆథాం, బాబా, శ్రీనివాస్, న్యాయవాది గంధం కోదండపాణి, వాలీబాల్ జాతీయ క్రీడా కారులు తమ్మిశెట్టి శ్రీనివాస్‌రావు, పంది కల్యాణ్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎస్ఐ అంతిరెడ్డి

చింతలపాలెం : క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని ఎస్ఐ అంతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం విజయదశమి సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు మామిడి వెంకటేశ్వర్లు, ఖాజా, నర్సింహారెడ్డి, సాయి పాల్గొన్నారు.

రెడ్డి అన్నదాన సత్రానికి రూ.2లక్షల విరాళం

చెక్కు అందిస్తున్న బీరవోలు దయాకర్‌రెడ్డి సునీత దంపతులు

మఠంపల్లి, అక్టోబర్ 11 : మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో గల రెడ్డి అన్నదాన సత్రం అభివృద్ధికి మర్రూరు గ్రామస్తులు బీరవోలు దయాకర్‌రెడ్డి సునీత దంపతులు రూ.2లక్షలు ఆర్థికసాయం అందించినట్లు సత్రం అధ్యక్షుడు సామల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ విరాళాన్ని సత్రంలో ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి ఉపయోగిస్తామన్నారు. అనంతరం దాతలను సన్మానించారు. కార్యక్రమంలో సైదారెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంబిరెడ్డి, కృష్ణారెడ్డి, చిట్టెంరెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మి, చక్రారెడ్డి తదితరులున్నారు.

గౌడ్‌లు ఐకమత్యంతో ఉండాలి : అంజిబాబు

గరిడేపల్లి, అక్టోబర్ 11 : గౌడ కులస్తులు ఐకమత్యంగా ఉండాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మడ్డి అంజిబాబు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో శుక్రవారం హలో గీతన్న.. చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆయన శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల సైదయ్య, మండల కార్యదర్శి బొల్లేపల్లి శ్రీనివాస్, నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొంతగాని లక్ష్మయ్య, లక్ష్మమ్మ తదితరులున్నారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి : భానుశ్రీ

నడిగూడెం, అక్టోబరు 11 : తపాలా సేవలను సద్వినియోగం చేసకోవాలని సబ్ పోస్ట్‌మాస్టర్ భాను శ్రీ అన్నారు. స్థానిక తపాలా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఖాతాదారుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అహ్మద్ షరీఫ్, దున్న వీరబాబు, శరత్, వెంకటేశ్వర్లు, ఉప్పయ్య, నజీర్ పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

చింతలపాలెం, అక్టోబర్ 11 : మండలంలోని చింత్రియాల గ్రామంలో కొలువుదీరిన నీల కంటేశ్వరస్వామి ఆలయానికి ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసినట్లు కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ వారు ధర్మకర్తల మండలి నియమాకానికి ఈ నెల 10న నోటిఫికేషన్ జారీ చేశారని, ఆసక్తి గల వారు ఈ రోజు నుంచి 20 రోజుల్లోగా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ నల్లగొండలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

చెడుపై మంచి సాధించిన గెలుపే విజయదశమి : వెంకట్‌రెడ్డి

గరిడేపల్లి, అక్టోబర్ 11 : చెడుపై మంచి సాధించిన గెలుపే విజయదశమి అని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు.

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

మేళ్లచెర్వు పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

మేళ్లచెర్వు, అక్టోబర్ 11 : వైద్య సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని శుక్రవారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఓపీ, జ్వర సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు అవగాహన కల్పించి ప్రభుత్వ దవఖానల్లో డెలివరీలను పెంచాలని వైద్యులను ఆదేశించారు. పీహెచ్‌సీలో కొత్త అటెండర్‌ను వేరే దగ్గర నుంచి రప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట వైద్యాధికారులు సీతామహాలక్ష్మి, అశోక్, సీసీ శ్రీనివాస్‌రావు, సీహెచ్ఓ వినోద్‌కుమార్, సూపర్‌వైజర్లు కుమారి, రాములు ఉన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని పీహెచ్‌సీని డీఎంహెచ్ఓ సందర్శించి రికార్డులు పరిశీలించారు. విధులకు గైర్హాజరైన సీనియర్ అసిస్టెంట్‌కు షోకాజు నోటీసులు జారీ చేశారు.

మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

చింతలపాలెం : మెడికల్ క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆయన సందర్శించి ఆయన మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలో పీహెచ్‌సీ భవనం కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ సచిన్, అశోక్, సీహెచ్ఓ వినోద్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ బందెల రాములు, ఏఎన్ఎం నాగకల్యాణి, వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు ఉన్నారు.

హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలం : సీపీఎం

మాట్లాడుతున్న మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు

నడిగూడెం, అక్టోబర్ 11 : ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం గ్రామ కార్యదర్శిగా ఎస్‌కె సైదా హుస్సేన్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎం. ముత్యాలు, ఏనుగుల వీరాంజనేయులు, కోరుట్ల శ్రీనివాస్, మల్లెల వెంకన్న, హనీఫ్, జాన్‌బాబు పాల్గొన్నారు.

శ్రీవాణికి 5 ప్రభుత్వ ఉద్యోగాలు

బిట్టు శ్రీవాణి

గరిడేపల్లి, అక్టోబర్ 11 : మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన బిట్టు శ్రీవాణి 5 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. భర్త రవి ఫైర్ డిపార్ట్‌మెంట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. భర్త సహకారంతో ఎలాంటి కోచింగ్ లేకుండా ఇటీవల ప్రకటించిన కస్తూర్బా గాంధీలో ఒకటి, గురుకులాల్లో 3 ఉద్యోగాలు సాధించింది. ప్రస్తుతం నేరెడుచర్ల మండలం చిల్లేపల్లి కేజీబీవీలో ఉద్యోగం చేస్తున్నది. ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో బయోసైన్స్‌లో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించింది. మొత్తం 5ఉద్యోగాలు సాధించిన శ్రీవాణిని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందిస్తున్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

సుధాకర్ భార్యకు ఎఫ్‌డీ పత్రాలు అందిస్తున్న పదో తరగతి విద్యార్థులు

పెన్‌పహాడ్, అక్టోబర్ 11 : పెన్‌పహాడ్ మండలం మాచారం గ్రామానికి చెందిన గద్దల సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో భార్య, రెండేండ్ల కుమార్తె ఒంటరయ్యారు. అతడి పదో తరగతి మిత్రులు రూ.1.18లక్షలను జమ చేసి, కుమార్తె పేరు మీద బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. సంబంధిత పత్రాలను శుక్రవారం సుధాకర్ భార్యకు అందించారు.

పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది సభ పోస్టర్ ఆవిష్కరణ

అర్వపల్లి, అక్టోబర్ 11 : ఈ నెల 24న హైదరాబాద్‌లో జరిగే పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది సభను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో శుక్రవారం సంఘం పూర్వ విద్యార్థుల పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లంల వెంకన్న, విజయ్, శంకర్, కిరణ్, పూర్వ విద్యార్థులు సంపత్, మహేశ్, నరేందర్, నవీన్, సాయి, సురేశ్ పాల్గొన్నారు.

నడిగూడెం : సిరిపురంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

అర్వపల్లిలో..

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నడిగూడెం, అక్టోబర్ 11 : మండలంలోని సిరిపురం జడ్పీహెచ్ఎస్‌లో 2005-06లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు శుక్రవారం పాఠశాలలో సమ్మేళనమయ్యారు. 18 ఏండ్ల తరువాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని ఆనందంగ గడిపారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానించారు.

అర్వపల్లి : మండలంలోని చైతన్య భారతి ఉన్నత పాఠశాలలో 2003-04లో పదో తరగతి చదివిన విద్యార్థులు శుక్రవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ 20 ఏండ్లలో చనిపోయిన గురువు, విద్యార్థులకు నివాళులర్పించారు. అనంతరం అందరు ఆటపాటలతో, ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కేశగాని మహేశ్వర్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, పగిడిమర్రి రామ్మూర్తి, కుంభం సోమయ్య, దారం శ్రీనివాస్, దయాకర్ పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అబ్దుల్ కలీమ్

మిర్యాలగూడ, అక్టోబర్ 11: సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సమాచార హక్కు వికాస సమితి మిర్యాలగూడ మండల అధ్యక్షుడు ఎండీ అబ్దుల్ కలీమ్ అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్, తాసీల్దార్, ఎంపీడీఓ, ఏఓ కార్యాలయాల్లో వినతిపత్రాలను అందజేసి మాట్లాడారు. ఈ నెల 14 నుంచి 19 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆధ్వర్యంలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎండీ సల్మాన్, బైరం కృష్ణ, పిన్నం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం

ఎస్జీటీ ఉద్యోగం సాధించిన పుష్పలతను సన్మానిస్తున్న సంతోష్ యాదవ్

మర్రిగూడ, అక్టోబర్ 11 : మండలంలోని యరగండ్లపల్లిలో డీఎస్సీలో ఎస్జీటీ ఉద్యోగం సాధించిన బచ్చనగోని పుష్పలత, ఆవాంచల దర్శన్‌ను సామాజిక కార్యకర్త, బీఆర్ఎస్ యువజన నాయకుడు వల్లంల సంతోష్ యాదవ్ శుక్రవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు తన వంతుగా సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

టీచర్లుగా ఎంపికైన వారికి మంత్రి అభినందనలు

నార్కట్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణవెల్లెంల, మాండ్ర గ్రామాలకు చెందిన సోమనబోయిన నరేశ్, మాండ్ర వేణు ఇటీవల డీఎస్సీలో టీచర్లుగా ఎంపిక కావడంతో వారిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ సర్పంచులు గోసుల భద్రాచలం, దామెర ఉదయ్ కుమార్, పల్లె నరేందర్ రెడ్డి, బొడిగె స్వామి, సోమనబోయిన లక్ష్మణ్, గణేశ్ ఉన్నారు.

అర్థిక సాయం

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మన్యం శ్రీను ముదిరాజ్ గుండెపోటుతో అకాల మరణం చెందడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. వడ్డె భూపాల్ రెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ రజితాశ్రీనివాస్‌కు శుభాకాంక్షలు

నకిరేకల్, అక్టోబర్ 11 : నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌కు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు మహా కలశ పూజ

కలశాలతో ఊరేగింపుగా వెళ్తున్న భవాని స్వాములు

త్రిపురారం, అక్టోబర్ 11 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న దుర్గామాతకు మహా కలశ పూజ నిర్వహించారు. 11 సంవత్సరాలుగా దుర్గామాతను ఏర్పాటు చేసి నిత్య పూజలు అందిస్తున్నామని భవాని స్వాములు తెలిపారు. కుంకుమార్చన, కలశ పూజ ప్రధానమైనవని, ప్రతి సంవత్సరం 50 మందికి పైగా భవాని మాలను ధరించి దేవి నవరాత్రి ఉత్సవాలు నియమ నిష్టలతో జరుపుతామని భవాని స్వాములు పేర్కొన్నారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఆయుధ పూజ


మాటూరు సబ్ స్టేషన్‌లో పూజలు చేస్తున్న ఏఈ రవీందర్‌రెడ్డి

త్రిపురారం, అక్టోబర్ 11 : మండలంలోని అన్ని సబ్ స్టేషన్లలో ఏఈ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. త్రిపురారం, కామారెడ్డిగూడెం, పెద్దదేవులపల్లి, మాటూరు, నీలాయగూడెం గ్రామాల్లో ఉన్న 120 కేవీ సబ్ స్టేషన్లలో ఆయుధ పూజ నిర్వహించామని ఏఈ తెలిపారు. కార్యక్రమాల్లో సబ్ ఇంజినీర్ పవన్‌కుమార్, లైన్‌మెన్లు మోతీలాల్, నరసింహారావు, మురళి, వాషింగ్టన్, లైన్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ జూనియర్ లైన్‌మెన్లు మధు, స్వామి, నాగయ్య, సైదులు, షరీఫ్, నాగరాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ